ప్రకాశం జిల్లా తేది:02.03.2025

**ఆధునీకరించిన పొదిలి సర్కిల్ కార్యాలయమును ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్ ఐ.పి.యస్ గారు**

**వృత్తిలో నైపుణ్యత, విధుల్లో నిబద్ధత ద్వారా ప్రజా మన్ననలు పొందేలా సేవలందించాలి: జిల్లా ఎస్పీ గారు**

**నేరరహిత సమాజ స్థాపనలో పోలీసులకు ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలి.**

పొదిలి పట్టణంలోని 1940 సంవత్సరం బ్రిటిష్ కాలం నాటి చరిత్రాత్మకమైన నిర్మాణం కలిగిన (85 సం) పాత పోలీస్ స్టేషన్ ను నూతన హంగులతో ఆధునీకరించి, అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దిన పొదిలి సర్కిల్ కార్యాలయమును ఆదివారం జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు. ఆధునీకరణలో భాగంగా సర్కిల్ ఆఫీసులో ఏర్పర్చిన నూతన ఫర్నిచర్, కంప్యూటర్లు, ప్రజల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్, ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం, సిబ్బందికి విశ్రాంతి గది మరియు ఇతర సాంకేతిక పరికరాలను జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సర్కిల్ కార్యాలయం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, సౌకర్యవంతమైన వాతావరణంతో రూపొందించబడిందని, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి దోహదపడుతుందన్నారు. సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను  పరిరక్షించడంలో, నేర నియంత్రణ, నేరస్థులపై నిఘా ఉంచడం, మహిళా భద్రత, ప్రజలకు రక్షణ కల్పించడం తదితర పోలీస్ సేవలను సమర్థవంతంగా అందించడం జరుగుతుందన్నారు.

కాలంతో పాటు మారుతున్న నేరాల స్వభావం, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరియు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుంటూ ఈ నూతన కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకొని, మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, బాధితులతో మర్యాదగా, ఓపికగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణలో నూతన పద్ధతులను అవలంబించాలని, వృత్తిలో నైపుణ్యత, విధుల్లో నిబద్ధత ద్వారా ప్రజా మన్ననలు పొందేలా సేవలందించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని స్థాయిల్లో వినియోగించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో ముందుకు సాగుతున్నామని, ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారికి సత్వర న్యాయం అందించేలా స్నేహ పూర్వక సేవలను అందిస్తున్నామని తెలిపారు. నేర రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు పోలీసు యంత్రాంగానికి ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. అనంతరం  జిల్లా ఎస్పీ గారు సర్కిల్ భవనంపై జాతీయ జెండాను ఎగురవేశారు.

రీమోడలింగ్ పనులను ప్రత్యేక బాధ్యతగా తీసుకొని వేగంగా పూర్తి చేయటంలో పాటుబడిన గతంలోని పొదిలి సీఐ రాఘవేంద్ర, ప్రస్తుత సీఐ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ లు అమీర్, శ్రీనివాసులు, కానిస్టేబుళ్ నాయక్, హోంగార్డులు, ఖలీల్, షను, మహిళా పోలీస్ నాగలక్ష్మి  మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. పోలీస్ స్టేషన్ రీ మోడలింగ్ పనులలో సహాయసహకారాలు అందించిన దాతలకు మరియు ప్రజలకు జిల్లా ఎస్పీ గారు కృతజ్ఞతలు తెలియచేసినారు.

మహిళా పోలీస్ నాగలక్ష్మి జిల్లా ఎస్పీ గారికి నాలుగు సీసీ కెమెరాలు అందజేయడం జరిగింది.సీసీ కెమెరాలు నేరాలు నియంత్రణ, శాంతి భద్రత విషయంలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజలకు సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి వాటిని ఏర్పాటు చేసుకునే విధంగా మరియు దాతల సహకారంతో కెమెరాలను అందించిన మహిళా పోలీసు నాగలక్ష్మి జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారోత్సవాల్లో జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్, మెడికల్ క్యాంపులు,యోగ, స్కూల్/ కళాశాలలో వ్యాస,వ్యకృత పోటీలు, అవగాహన ర్యాలీ, మహిళల హక్కులను తెలియజేసేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, మార్కాపురం డిఎస్పి నాగరాజు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పొదిలి సీఐ వెంకటేశ్వరరావు, సిఐలు,ఆర్ఐ,పొదిలి ఎస్సై వేమన,ఎస్సైలు,సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.










PRAKASAM DISTRICT POLICE
CIRCLE INSPECTOR'S OFFICE, PODILI
Date : 02-03-2025
Inaugurated by
Sri A.R.DAMODHAR, IPS.,
Superintendent of Police, Prakasam District
In The Presence Of
Sri B. LAKSHMI NARAYANA
Sub-Divisional Police Officer, Darsi
Sri T. VENKATESWARLU
Circle Inspector of Police, Podili
and
Podili Circle Sub-Inspectors and Staff
Special Thanks to
Sri K.V. RAGHAVENDRA
Formerly C.I of Police, Podili
Sri Sd. AMEER
Head Constable, Intelligence, Markapuram.






CIRCLE INSPECTOR's OFFICE - PODILI
సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయము - పొదిలి
దర్శి సబ్ డివిజన్ - ప్రకాశం జిల్లా
C.I., Podili
Cell: 9121102172




1940



